మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
17వ వసంతంలోకి

మంగళవారం 26 డిసెంబరు 2023 పేజీలు 8

# యేసు క్రీస్తు చూపిన మార్గంలో పయనిద్దాం

## ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** యేసు క్రీస్తు చూపిన మార్గంలో మనం పయనిద్దాం పిలుపు నిచ్చారు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని యంబిసి చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. గత సంవత్సరం కంటే గొప్పగా వచ్చే సంవత్సరం మీ జీవితాల్లో సుఖసంతోషాలు నిండా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. మన కుటుంబంలోనే కాదు, సమాజంలో కూడా శాంతి, సహనం, ధర్మాన్ని కాపాడేందుకు అనుక్షణం తపించే మనస్తత్వం కలిగి ఉంటేనే భవిష్యత్తు బాగు ఉంటుంది అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా మహబూబ్ నగర్ ప్రజలకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం పేద మహిళలకు ఉచిత బట్టలు

మిగతా 2లో

# జీఓ 46ను రద్దు చేస్తాం

- ఈ సమస్యపై ప్రభుత్వం సానుకూలంగా స్పందిస్తుంది
- అభ్యర్థులు ఎవరు ఆందోళన చెందొద్దు
- డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ



**అచ్చంపేటఅర్బన్ మేజర్‌న్యూస్:** జీవో నెంబర్ 46 ను ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుందని, దాని త్వరలో రద్దు చేసే అవకాశాలు ఉన్నాయని డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ అన్నారు. సోమవారం అచ్చంపేట పట్టణంలోని అంబేద్కర్ ప్రజా భవన్ లో మీడియా సమావేశాన్ని ఏర్పాటు చేసి మాట్లాడారు ఈ సమావేశంలో పోలీస్ అభ్యర్థి అడిగిన ప్రశ్నకు ఆయన బదులిస్తూ గత ప్రభుత్వం వేసిన పోలీస్ రిక్రూట్మెంట్ లో చాలా ఇబ్బందులు తలెత్తాయని జీవో నెంబర్ 46 ద్వారా గ్రామీణ ప్రాంతాల పోలీస్ అభ్యర్థులు చాలా ఇబ్బందులకు గురైనట్లు తెలిపారు. జీఓ నెంబర్ 46 గురించి ఉమ్మడి మహబూబ్ నగర్ . నల్గొండ జిల్లాల ఎమ్మెల్యేలు సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని అన్నారు. ఈ సమస్యపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు వెల్లడించారు. దీనిపైన ప్రభుత్వం త్వరలోనే నిర్ణయం తీసుకుంటుందని చెప్పారు. ఈ సమస్య కోర్టులో ఉన్నప్పటికీ, ప్రభుత్వం దీని పై సానుకూలంగా స్పందిస్తూ ఉండడంతో అభ్యర్థులు ఎవరు భయాందోళనకు గురి చెంద వద్దని కచ్చితంగా 46 జీవోను రద్దు చేయడం జరుగుతుందని, ఇది ప్రజా ప్రభుత్వం అని అభ్యర్థులకు విజ్ఞప్తి చేశారు రానున్న రోజుల్లో జరిగే పరీక్షలో ఎలాంటి అవకతవకలు జరగకుండా కటిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో అడ్వకేట్ రాజేందర్. గోపాల్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు

# సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా

- జూమ్ మీటింగ్‌లో నేరుగా ప్రజలతో మాట్లాడిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**వనపర్తిప్రతినిధి మేజర్‌న్యూస్:** వనపర్తి నియోజకవర్గంలోని సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తానని వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి అన్నారు. సోమవారం నిర్వహించిన జూమ్ మీటింగ్ లో నేరుగా ప్రజలతో ఆయన మాట్లాడారు. వనపర్తి సెగ్మెంట్ మండలలోని, గ్రామాలకు సంబంధించి జరగాల్సిన అభివృద్ధి పనుల గురించి జూమ్ వీడియో కాల్,, ఫోన్ ఇన్ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాలు పంచుకున్నారు. ఫోన్ ఇన్ కార్యక్రమంలో ప్రజలు చాలసమస్యలు ఆయన దృష్టికి తెచ్చారు. ఖిల్లా ఘనపురం మండలంలో గంజాయి ప్రభావం ఎక్కువగా ఉందని, దీనివల్లయువత వ్యసనాలకు బానిసలవుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకపోయారు. అదే విధంగా భూ ఆక్రమణలు కూడా చోటు చేసుకున్నాయని, వాటిని అరికట్టాలని కోరారు. పెబ్బేర్, శ్రీరంగాపూర్ మండలాల్లో రోడ్లకు సంబంధించిన నిర్మాణాలు జరపాలని, బస్సుల సౌకర్యం కూడా ఆయా గ్రామాలకు ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, పీహేచ్‌సీ లో సైతం సిబ్బందిని నియామకాలు చేపట్టాలని వారు ఎమ్మెల్యేని కోరారు. పెబ్బేర్, శ్రీరంగాపూర్లలో శిథిలావస్థలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం మరమ్మతులు చేపట్టాలని కోరారు. రేవల్లి, గోపాల్‌పేట్, పెద్దమందడి మండలాల్లోని ఆయా గ్రామాల్లో సైతం రోడ్ల నిర్మాణాలు చేపట్టాలని, పెద్ధమందడిలో ఎస్‌బీఐ బ్యాంక్ ఏటిఎంలు ఏర్పాటు చేయాలని వారు కోరారు. ఇక్కడ పీహేచ్‌సీ ఊరు

మిగతా 2లో

# గ్రామీణ ప్రాంత ప్రతి మహిళా లక్షాధికారి కావడమే మోడీ లక్ష్యం

- కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వపు శాఖ జాయింట్ సెక్రెటరీ రాహుల్ కశ్యప్
- మన సంకల్పం - వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ద్వారా ప్రజలలో కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పించడం లక్ష్యం



**నాగర్‌కర్నూల్, మేజర్ న్యూస్:** 2047 సం. నాటికి భారత్ ఒక మాహా శక్తివంతమైన దేశంగా నిలవనున్నదని, కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజలు అవగాహన కలిగి వినియోగించుకోవాలని, అధికారులు, ప్రభుత్వ యంత్రాంగం అవగాహన కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉందని అందుకే ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామని కేంద్ర ప్రభుత్వ గ్రామీణ అభివృద్ధి మంత్రిత్వపు శాఖ అదనపు కార్యదర్శి రాహుల్ కశ్యప్ అన్నారు. కేంద్ర ప్రభుత్వ పథకాలను సద్వినియోగపరచుకొని గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతి మహిళ లక్షాధికారి కావడమే భారత ప్రభుత్వ, గౌరవ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ముఖ్య ఉద్దేశమని ఆయన అన్నారు సోమవారం నాగర్‌కర్నూలు జిల్లా తాడూరు మండలంలోని అంతారం, ఐతోల్ గ్రామాల్లో ఏర్పాటు చేసిన వికసిత్ భారత్ సంకల్ప యాత్ర లో భాగంగా నిర్వహించిన గ్రామసభ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ గ్రామీణాభివృద్ధి మంత్రిత్వపు శాఖ జాయింట్ సెక్రెటరీ రాహుల్ కశ్యప్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వికసిత్ భారత్ సంకల్ప్ యాత్ర కార్యక్రమం సందర్భంగా హాజరైన ప్రజలందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. భారత ప్రభుత్వం, రాష్ట్రాల భాగస్వామ్యంతో, పారిశుద్ధ్య సౌకర్యాలు, అవసరమైన ఆర్థిక సేవలు, ఎల్పిజి కనెక్షన్లకు ప్రాప్యత, పేదలకు గృహాలు, ఆహార భద్రత వంటి ప్రాథమిక సౌకర్యాలను అందించడానికి దాని ప్రధాన పథకాల ద్వారా సంతృప్త మిషన్లో చురుకుగా నిమగ్నమై ఉందన్నారు. సరైన పోషకాహారం, నమ్మకమైన ఆరోగ్య సంరక్షణ, స్వచ్ఛమైన తాగునీరు, నాణ్యమైన విద్య తదితర అవసరమైన సేవలను అర్హులైన లబ్దిదారులందరికీ అందుబాటులో ఉంచడం భారత ప్రభుత్వ లక్ష్యం అని తెలిపారు. భారత ప్రభుత్వం అందించే పథకాలను సులభతరం చేయడానికి పౌరులకు లభించే ప్రయోజనాలు మరియు వివిధ సౌకర్యాల గురించి అవగాహన కల్పించడం ఇందులో మరొక దశ అని అన్నారు. సంక్షేమ పథకాల ప్రయోజనాలను అర్హులందరికీ అందేలా అవగాహన కల్పించడంతో పాటు కోట్లాది మంది పౌరుల నిర్లక్ష్య భావనను దూరం చేయడం ఈ యాత్ర లక్ష్యం అన్నారు. 2047 నాటికి స్వావలంబన మరియు అభివృద్ధి చెందిన భారతదేశం యొక్క లక్ష్యాన్ని సాధించడం, భారత ప్రభుత్వ పథకాల సంతృప్తతను సాధించడం, పేద ప్రజలకు పథకాలు చేరుకోవడంపై దృష్టి సారించడం యాత్ర లక్ష్యం అని, వివిధ పథకాల కింద అర్హులై ఉండి, కానీ ఇప్పటివరకు ప్రయోజనాలను పొందని బలహీన వర్గాలను చేరుకోవడానికి సమాచార వ్యాప్తి మరియు పథకాల గురించి అవగాహన కల్పించడం, వారి వ్యక్తిగత కథనాలు మరియు అనుభవ భాగస్వామ్యం ద్వారా ప్రభుత్వ పథకాల లబ్ధిదారులతో పరస్పర ముఖాముఖి ద్వారా పౌరుల నుండి నేర్చుకోవడం, యాత్ర సమయంలో నిర్ధారించబడిన

మిగతా 2లో

# తిమ్మప్ప స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు



**గద్వాల మేజర్ న్యూస్:** మల్దకల్ మండలం కేంద్రంలోని శ్రీ శ్రీ స్వయంభూ లక్ష్మీ వెంకటేశ్వర (తిమ్మప్ప స్వామి) బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఎమ్మెల్యే దంపతులు బండ్ల జ్యోతి కృష్ణమోహన్ రెడ్డి స్వామి వారికి పట్టు వస్త్రాలు సమర్పించారు. అంతకు ముందు ఈవో ,వేద బ్రాహ్మణులు పూర్ణకుంభంతో ఎమ్మెల్యే దంపతులకు స్వాగతం పలికారు. అనంతరం శ్రీదేవి భూదేవి సమేత స్వామి వారి కళ్యాణం మహోత్సవంలో పాల్గొన్నారు. శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే దంపతులు స్వామివారి ఆశీస్సులు పొందారు. స్వామి వారి ఆశీస్సులతో గద్వాల నియోజకవర్గ ప్రజలందరికీ రైతులకు వ్యవసాయ రంగంలో పాడి పరిశ్రమలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో, నిండు నూరేళ్లు జీవించాలని మనస్ఫూర్తిగా కోరుకోవడం దినదిన అభివృద్ధి చెందాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీలు రాజారెడ్డి విజయ్, జెడ్పిటిసి ప్రభాకర్ రెడ్డి, పిఏసీఎస్ ఛైర్మన్ తిమ్మారెడ్డి, మండలం రైతు బంధు సమితి అధ్యక్షుడు మధుసూదన్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి దంపతులు, మండలం పార్టీ అధ్యక్షులు

మిగతా 2లో

## మహెూన్నత వ్యక్తి వాజ్ పేయి



**కృష్ణ మేజర్ న్యూస్ :** స్వర్గీయ,మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి మహెూన్నత వ్యక్తి అని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు సోమ శేఖర్ గౌడ్, మండల అధ్యక్షులు శ్రీనివాసులు అన్నారు. సోమవారం మండల కేంద్రంలో ని బిజెపి అధ్వర్యంలో దత్తాత్రేయ స్వామి దేవాలయంలో భారతరత్న వాజ్ పేయి జయంతి పురస్కరించుకుని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మజ్జిగ సురేష్, ప్రధాన కార్యదర్శి నల్లే నర్సప్ప, అజిత్ దీక్షితులు, ఉసెనప్ప, బాలరాజ్, శక్తి సింగ్, రమేష్, రాజు రవి ,తదితరులు పాల్గొన్నారు.



**మహబూబ్‌నగర్ అర్బన్ మేజర్‌న్యూస్:** 22వవార్డు భగీరధ కాలనీలో సోమవారం అటల్ బిహారీ వాజ్పాయ్ 99వ జయంతి కార్యక్రమం బిజెపి శ్రేణులు నిర్వహించారు. బిజెపి నాయకులు మాట్లాడుతూ అటల్ బిహారీ వాజపేయి జీవితం అందరికీ ఆదర్శం అన్నారు. నాయకులు మాజీ కౌన్సిలర్ జిల్లా కోశాధికారి పాండురంగారెడ్డి , శక్తి కేంద్రం ఇంచార్జ్ రవీందర్ రెడ్డి, దామరిగిద్దాహరినాథ్, వేమారెడ్డి హరి ప్రసాద్ రాజేష్ కమలేకర్, వెంకటయ్య ,కరుణాకర్ రెడ్డి ,మయూరినాథ్ సిద్ధార్థ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**లింగాల, మేజర్‌న్యూస్:** భారత దేశ మాజీ ప్రధానమంత్రి దివంగత అటల్ బిహారీ వాజేపేయి సేవలు చిరస్మరణీయ మని బీజేపీ పార్టీ మండల అధ్యక్షులు యాదగిరి సలేశ్వరం అన్నారు. సోమవారం అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని లింగాలలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. లింగాలలోని ప్రభుత్వ దవాఖానలో రోగులకు పండ్లు, బ్రెడ్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విపక్షాల ప్రశంసలు సైతం అందుకున్న గొప్ప వ్యక్తి వాజ్‌పేయి అన్నారు. అటల్‌జీ పాలనలో దేశం అగ్రగామిగా నిలిచిందని ఆయన దేశానికి చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేపి జిల్లా కార్యవర్గ సభ్యులు విష్ణు చారి, శక్తి కేంద్ర ఇంఛార్జి అశోక్, ప్రసాద్, తులసి రామ్ నాయక్, రాజు, రవి, వెంకటేశ్, శ్రీను పాల్గొన్నారు.



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** మండల కేంద్రం లోని బిజెపి కార్యాలయం వద్ద మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్ పాయ్ పూలమాలలు వేసి బిజెపి నాయకులు ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నంబిరాజు, అసెంబ్లీ కన్వీనర్ రమేష్, జిల్లా నాయకులు ఎర్ర వెంకటన్న, చంద్రుడు, మండల అధ్యక్షుడు దశరథ్ ,మండల నాయకులు బాలచందర్, మనోహర్ ,సత్యం గౌడ్, రమేష్, రాజు గోపాల్, నాగన్న, వెంకటన్న ,నర్సింలు, నరసింహ, వెంకటన్న తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా క్రిస్మస్ వేడుకలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** యేసు చూపిన మార్గంలో నడవాలని స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సోమవారం క్రిస్మస్ పండగ సందర్భంగా కల్వకుర్తి పట్టణంలోని వార్కింటెన్ మెమోరియల్ యంబి చర్చ్, కాటన్ మిల్ చర్చ్, స్వాతి గార్డెన్లో ఏర్పాటుచేసిన క్రిస్మస్ వేడుకల్లో జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీ సింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తదితర నాయకులతో ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు, అనంతరం క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే, జడ్పీ వైస్ చైర్మన్, పలువురు నాయకులను పలు చర్చిలలో పాస్టర్లు శాలువాతో ఘనంగా సత్కరించారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ శాంతి ప్రేమకు చిహ్నంగా నిలిచే క్రిస్మస్ వేడుకలు క్రైస్తవ కుటుంబాలలో ఆనందాన్ని నింపాలన్నారు, సమాజంలో ఎవర్ని ద్వేషించకూడదని, ప్రతి ఒక్కరు పొరుగు వారి పట్ల ప్రేమ ఆప్యాయత కనపరచాలన్నారు, ఈ కార్యక్రమంలో ఏజాస్, సతీష్, విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఆశాదీప్ రెడ్డి, సంజీవ్ యాదవ్, చంద్రకాంత్ రెడ్డి, నిజాముద్దీన్, రాహుల్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్, పలు చర్చిల పాస్టర్లు, క్రైస్తవ సోదరులు తదితరులు ఉన్నారు.

## గ్రామీణ ప్రాంత ప్రతి మహిళా లక్షాధికారి కావడమే మోడీ లక్ష్యం

(మొదటిపేజీ తరువాయి)

వివరాల ద్వారా సంభావ్య లబ్ధిదారుల నమోదు దీని ముఖ్య ఉద్దేశ్యం అని అన్నారు. సంతృప్త ప్రాతిపదికన భారత ప్రభుత్వం అమలు చేస్తున్న 17 పథకాల వివరాలను ఆయన వివరించారు. ఆయుష్మాన్ భారత్ యోజన- సంవత్సరానికి కుటుంబానికి రూ.5 లక్షల ఉచిత ఆరోగ్య సంరక్షణను అందించడానికి. ప్రధానమంత్రి ఆవాస్ యోజన పేదలకు గృహనిర్మాణ పథకం జల్ జీవన్ మిషన్- ప్రతి ఇంటికి సురక్షితమైన మంచినీటిని అందించడం ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్- రైతులకు స్వల్పకాలిక రుణ సదుపాయాలను అందించడానికి పీఎం పోషణ్ అభియాన్ పాఠశాల పిల్లలకు పౌష్టికాహారం అందించడం, దీనదయాళ్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధి మిషన్ కింద ప్రధాన పేదరిక నిర్మూలన కార్యక్రమం,పీఎం ఉజ్వల యోజన- పేద కుటుంబాల నుండి మహిళలకు ఉచిత ఎల్పిజి కనెక్షన్లను అందించడానికి పీఎం గరీబ్ కళ్యాణ్ అన్న యోజన లబ్ధిదారులకు నెలకు 5 కిలోల ఉచిత ఆహార ధాన్యాలు అందించడానికి, ప్రధానమంత్రి భారతీయ జన ఔషధి పరియోజన చాలా తక్కువ ధరకు జనరిక్ ఔషధాలను అందించడానికి, పీఎం స్వామిత్వ గ్రామాల సర్వే మరియు గ్రామ ప్రాంతాల్లో మెరుగైన సాంకేతికతతో మ్యాపింగ్ వంటి అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలు పేద ప్రజల సంక్షేమానికి ఎంతగానో తోడ్పడుతున్నాయని తెలిపారు. పీఎం విశ్వ కర్మ యోజన, అమృత్ సరోవర్, జల జీవన్ మిషన్, పీఎం కిసాన్ వంటి పలు సంక్షేమ, అభివృద్ధి పథకాలు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న వాటిని ప్రజలకు అందించేలా కృషి చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వ అధికారులకు రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. వికసిత్ భారత్ సంకల్ప యాత్ర వాహనాలు జిల్లాలోని గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో నిర్దేశిత షెడ్యూల్ మేరకు ప్రతి వాహనం రోజుకు రెండు గ్రామాలు పర్యటిస్తూ ప్రజలకు కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తున్నామని ఆయన వివరించారు. అంతకుముందు దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి రికార్డెడ్ సందేశం ఎల్ఆడి తెరపై ప్రజల తో కలిసి ఆయన వీక్షించారు. మన సంకల్పం వికసిత్ భారత్ సంకల్ప యాత్ర ప్రతిజ్ఞను నిర్వహించారు. వివిధ బ్యాంకర్లు, శిశు సంక్షేమ శాఖ, వైద్య ఆరోగ్య శాఖ, మెప్మా, డిఆర్డిఎ, వ్యవసాయ శాఖ, పౌర సరఫరాల శాఖ తదితర శాఖలు ఏర్పాటు చేసిన కేంద్ర ప్రభుత్వ పథకాల స్టాల్ ను ఆయన సందర్శించారు. కేంద్ర ప్రభుత్వ పథకాల లబ్ధి పొంది వారి జీవన ప్రమాణాలను పెంపొందించుకుని ఆదర్శంగా నిలిచిన లబ్ధిదారులను ఆయన సన్మానించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ కుమార్ దీపక్, యూనియన్ బ్యాంక్ రీజినల్ మేనేజర్ వెంకటేశ్వరరావు, నాబార్డ్ డిడిఎం అఖిల్, ఎస్బిఐ రీజినల్ మేనేజర్ వెంకట్ నారాయణ, ఎల్ డి ఎం కౌశల్ కిషోర్ పాండే, పిడి డిఆర్డిఏ నర్సింగ్ రావు, వికసిత్ యాత్ర జిల్లా నోడల్ అధికారి శ్రీనివాసరెడ్డి, ఏపీడి రాజేశ్వరి, అంతారం, ఐతోల్ గ్రామ సర్పంచులు విజయమ్మ, ఇందుమతి, వివిధ శాఖల అధికారులు బ్యాంక్ అధికారులు పాల్గొన్నారు.

## ప్రజలకు సంక్షేమ పాలన అందిస్తా : నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక రెడ్డి



**మరికల్ మేజర్ న్యూస్:** ప్రజలకు సంక్షేమ పాలన అందించి వారి అభివృద్ధికి కృషి చేస్తానని నారాయణపేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణికరెడ్డి అన్నారు. సోమవారం మరికల్ మండలంలో ఉదయం తీలేరు గ్రామంలో క్రిస్మస్ సందర్భంగా చర్చిలో క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ కిట్లు పంపిణీ చేశారు. అనంతరం మరికల్ మండల కేంద్రంలో మరికల్- ఆత్మకూరు రోడ్డు సమీపంలో గల సూర్యచంద్ర కన్వెన్షన్ హాల్లో కృతజ్ఞత సభ నిర్వహించారు. ఇట్టి సమావేశానికి ఎమ్మెల్యే హాజరయ్యారు. ముందుగా మండల కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యేకు పూలమాల, శాలువతో సన్మానించారు. ఈ సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ ఓట్లేసి గెలిపించిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. పార్టీలకు అతీతంగా నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకుందామని అన్నారు. అర్హులకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా, 6 గ్యారంటీలను ప్రతి ఒక్కరు లబ్ధి పొందే విధంగా కాంగ్రెస్ కార్యకర్తలు ముందుండి పేద ప్రజలకు అందే విధంగా చూడవలసిన బాధ్యత ఉన్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు, సూర్యచంద్ర ఫౌండేషన్ చైర్మన్ సూర్య మోహన్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షులు బెలగంది వీరన్న, కాంగ్రెస్ సీనియర్ నాయకులు గొల్ల కృష్ణయ్య, గొల్ల రాజు, సురిటి హరితేజ, వెంకట్రామారెడ్డి, సూర్య ప్రకాష్, ఆనంద్ కుమార్, టైసన్ రఘు, హరీష్, జంగిడి రవి, ఆంజనేయులు, కుర్వ రఘు, ఎక్లాస్పూర్ మల్లేష్, శ్రీకాంత్ రెడ్డి, ఆంజనేయులు, కేడీఆర్ వివిధ గ్రామాల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** పట్టణంలోని అయ్యప్ప స్వామి దేవాలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అయ్యప్ప పడిపూజ కార్యక్రమంలో సోమవారం స్థానిక ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి పాల్గొని స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. గురుస్వాములు ఎమ్మెల్యే నారాయణరెడ్డి, జడ్పీ వైస్ చైర్మన్ బాలాజీసింగ్, మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్ కుమార్ తదితర నాయకులను శాలువలతో ఘనంగా సత్కరించారు, ఈ కార్యక్రమంలో నాయకులు విజయ్ కుమార్ రెడ్డి, శ్రీకాంత్ రెడ్డి, ఎజాస్, సతీష్, సంజీవ్ కుమార్ యాదవ్, చంద్రకాంత్ రెడ్డి, రాహుల్, పడకంటి వెంకటేష్, దున్న సురేష్, చంద్రకాంత్, అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

## రాజు గురుస్వామి ఆధ్వర్యంలో పాదయాత్ర బయలుదేరిన అయ్యప్ప స్వాములు



**మక్తల్, రూరల్‌మేజర్‌న్యూస్:** మక్తల్ పట్టణంలో అయ్యప్ప స్వామి దేవాలయంలో రాజు గురుస్వామి అధ్వర్యంలో 22 వ సారి శబరిమల కు పాద యాత్ర చేపట్టారు. ఈ సందర్భంగా రాజు గురుస్వామి మాట్లాడుతూ 23 మంది స్వాములు బృందంతో 20వసారి పాదయాత్ర వెళుతున్నామని జనవరి 14వ తారీఖున శబరి చేరుకుంటామని అయ్యప్ప స్వామి దయవల్ల ఎటువంటి ఆటంకం లేకుండా పాదయాత్ర చేస్తున్నామని తెలిపారు. విజయ్, నరేష్, యం.నరసింహ, సురేష్ బాబు గురు స్వాములు, చిట్యాల సురేష్, కన్య, కత్తి స్వాములు పాల్గొన్నారు.

## దర్గా దగ్గర ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పెద్ద మందడి మండలం మంగంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే మేఘారెడ్డి సోమవారం తన వ్యవసాయ క్షేత్రం లో ఉన్న దర్గా దగ్గర ప్రత్యేక పూజలు చేసి అన్నదానం చేశారు. ఎమ్మెల్యే స్వర్గస్తులైన తన తల్లిదండ్రులకు తన సోదరులు ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డిలతో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ పెద్దలు, పార్టీ శ్రేణి తదితరులు పాల్గొన్నారు.

## యేసు క్రీస్తు చూపిన మార్గంలో పయనిద్దాం

(మొదటిపేజీ తరువాయి)

పంపిణీ చేశారు. అనంతరం యంబిసి చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ ను సంఘ సభ్యులతో కలిసి కట్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్లమెంటు సభ్యులు మన్నె శ్రీనివాస్ రెడ్డి, మాజీమంత్రి డాక్టర్ వి.శ్రీనివాస్ గౌడ్, ఒబేదుల్లా కొత్వాల్, వరప్రసాద్, చర్చి కౌన్సిల్ సభ్యులు జాకబ్, జెఐ డేవిడ్, టైటస్ రాజ్, సిరాజ్ ఖాద్రీ, లక్ష్మణ్ యాదవ్, శ్రీ సిజె బెనహర్, డ్యానియల్ సామ్యుల్, బండ సునీల్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తా

(మొదటిపేజీ తరువాయి)

అవతల ఏర్పాటు చేయడం వల్ల అక్కడి ప్రజలకు ఇబ్బందికరంగా మారిందని దీనిపై దృష్టి సారించాలని కోరారు. అంతేకాకుండా మినీ అంబులెన్స్ కూడా ఏర్పాటు చేయాలని కోరారు .దీనిపై ఎమ్మెల్యే స్పందిస్తూ ఆయా మండలాల గ్రామాల్లో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.. కాంగ్రెస్ ప్రభుత్వం రోడ్లు, వైద్యంపై ప్రత్యేక దృష్టి సాధిస్తుందని చెప్పారు. గంజాయిని పూర్తిగా నిర్మూలిస్తామని, దీనిపై కఠిన చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులకు ఆదేశిస్తానని ఎమ్మెల్యే చెప్పారు.

## తిమ్మప్ప స్వామికి పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే దంపతులు

(మొదటిపేజీ తరువాయి)

వెంకటన్న, ఆలయం చైర్మన్ ప్రహల్లాద రావు, జిల్లా, మండలం సర్పంచులు సంఘం అధ్యక్షుడు వెంకటేశ్వర్ రెడ్డి, సర్పంచ్ యాకోబు, కౌన్సిలర్ నాగిరెడ్డి, ఎంపీటీసీ గోపాల్ రెడ్డి, రాజు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు సత్యం రెడ్డి, విక్రమ్ సింహారెడ్డి, చక్రం రెడ్డి, శేషం పల్లి నర్సింహులు, అజయ్, నరసింహ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, నరేందర్, మధునాయకి, ఆంజనేయులు, వెంకటేశ్వర్ రెడ్డి, రాముడు, భాస్కర్ గౌడ్, పరశురాముడు, ప్రవీణ్, తిమ్మరాజు బద్రి, నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# స్వర్గీయ అటల్ బిహారీ వాజ్ పాయ్ జయంతి



**దామరగిద్ద మేజర్‌న్యూస్:** భారత మాజీ ప్రధాని 99 వ జయంతి పురస్కరించుకొని మండల కేంద్రంలో వాజ్ పాయ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించడం జరిగింది. అయన భారత దేశానికి చేసిన సేవలను బీజేపీ అద్యక్షులు సత్తి సత్యనారాయణ వివరిస్తూ అందుకే ఆయన ఒక భారతరత్నగా పిలవబడ్డాడు. దేశానికి సుపరిపాలన అందించిన మహనీయుడిని జిల్లా కార్యదర్శి గోపాల్ రావు కార్యకర్తలకు తెలియ జేశారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాపాలి వెంకటప్ప, అద్దన్ మోహన్ రెడ్డీ, అడ్డన్ అన్నంత్ రెడ్డి, మండల మైనారిటీ మోర్చ అధ్యక్షుడు నభి, ఇండ్ల మాణిక్, కుర్వ సుదర్శన్, గూద ఈదప్ప, శ్రీనివాస్, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సత్యనారాయణ మృతి పై సంతాపం వ్యక్తం చేసిన పియు ఉపకులపతి - లక్ష్మి కాంత్ రాథోడ్



**మహబూబ్‌నగర్ పియుమేజర్ న్యూస్:** సత్యనారాయణ యాదవ్ గతం లో ఫార్మసీ కాలేజీలో ల్యాబ్ అసిస్టెంట్‌గా, ప్రస్తుతం యూనివర్సిటీ పీజీ కాలేజీ లో జూనియర్ అసిస్టెంట్‌గా పని చేస్తున్నారు. గత పదహేను రోజులుగా అనారోగ్యం తో (క్యాన్సర్ )బాధ పడుతూ మహబూబ్ నగర్ గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి 11 గంటలకు మృతి చెందారు. కొల్లాపూర్ నియోజక వర్గంలో నారాయణ పల్లి కి చెందిన సత్యనారాయణ కు భార్య ,ఇద్దరు కూతుళ్లు, కుమారుడు ఉన్నారు. విషయం తెలుసుకున్న పాలమూరు విశ్వవి ద్యాలయం వీసీ లక్ష్మి కాంత్ రాథోడ్ తీవ్ర సంతాపం వ్యక్తం చేసి, కుటుంబ సభ్యులను ఓదార్చి, కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకుంటామని సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారుసానుభూతి తెలియపరుస్తూ, సత్యనారాయణ ఇంత చిన్నవయస్సులో అకాల మరణం చెందడం బాధాకరమని అన్నారు

# అంత్యక్రియలకు రాఘవేందర్ నాయక్ ఆర్థిక సహాయం



**రాజాపూర్, మేజర్‌న్యూస్:** సింగమ్మగూడ గ్రామపంచాయతీ కేస్యనాయక్ తండాలో రాత్లావత్ దాస్య నాయక్" కుమార్తె "రాత్లావత్ కవిత" అక్మత్తుగా మృతి చెందింది. విషయం తెలుసుకున్న సింగమ్మగూడ గ్రామపంచాయతీ యువనాయకులు సభావత్ రాఘవేందర్ నాయక్ కుటుంబానికి పరామర్శించి 5000 రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. సభావత్ రాములు నాయక్,సభావత్ పెంట్య నాయక్, సభావత్ రూపసింగ్ నాయక్, విస్లావత్ శ్రీను నాయక్, రాత్లావత్ బద్య నాయక్, రాత్లావత్ కుమార్, శ్రీను, పథ్లాలావత్ నరసింహ, బాలకోటి, రమేష్, శివకుమార్, శివ, మరియు తండా వాసులు తదితరులు ఆర్థిక సహాయం అందజేసిన వారిలో ఉన్నారు.

# కారు ద్విచక్ర వాహనం ఢీకొని వ్యక్తి మృతి, ఒకరికి గాయాలు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని పిడ్డంపల్లి స్టేజి దగ్గర సోమవారం ఉదయం 10గంటల సమయంలో కారు, ద్విచక్ర వాహనం ఢీకొన్నాయి.ఈ ప్రమాదంలో పిడ్డంపల్లి గ్రామానికి చెందిన సుదర్శన్ రెడ్డి మృతి చెందగా ఆయన కొడుకు సాయిరెడ్డి కాలు విరిగిపోయింది మృతుని కుటుంబని ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని గ్రామస్తులు డిమాండు చేశారు

# ప్రతి ఒక్కరూ శాంతి సహకార గుణాలతో మెలగాలి

## - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి - ఘనంగా ఏసుక్రీస్తు జన్మదిన వేడుకలు



**తెలకపల్లి మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరూ శాంతి సహకార గుణాలతో మెలగాలని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం క్రిస్మస్ పర్వదినం సందర్భంగా మండల కేంద్రంలోని సిజిఎం చర్చిలో పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు చేశారు క్రిస్టియన్ సోదరులకు పండుగ శుభాకాంక్షలు తెలిపారు అదేవిధంగా మండల కేంద్రంలో మరియు పరిసర గ్రామాలలో క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. యేసు క్రీస్తు మానవాళికి తన ప్రాణాన్ని అర్పించి తిరిగి సజీవునిగా లేచిన దేవుడని ఆయన పుట్టుక ప్రపంచం మొత్తం వేడుకలు జరుపుకుంటారని క్రీస్తు చూపించిన ప్రేమ బాటలో అందరూ నడవాలని పాస్టర్స్ కోరారు. అనంతరం చిన్నపిల్లలలు యేసు పుట్టుకలోని పరమార్థాన్ని డాన్స్ ద్వారా తెలియజేసారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి తో పాటు, ప్రజా ప్రతినిధులు, ఎంపీపీ, గ్రామాల సర్పంచులు ఎంపిటిసిలు, వార్డు సభ్యులు, వివిధ పార్టీల నాయకులు, స్నేహితులు బంధువులు అధికారులు క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్టర్స్ గోవర్ధన్, ఎక్సిబా, కాంతయ్య, రెడ్డపాకుల బాబు, ఆంజనేయులు, విద్యాసాగర్ పరమేష్, కొమ్ము అనిల్ కుమార్, మల్లేష్ ,స్టీవెన్, బెంజమిన్ జోసెఫ్ ,సత్యం,ఆండ్రోస్, ఏలిషా ప్రశాంత్ ,వరకుమార్, శేఖర్, మల్లేష్, లలితమ్మ మహేశ్వరి కవిత రూప పద్మ పార్వతమ్మ ఇమ్మానుయేల్, జాన్ రవి, భరత్ కాంతు తదితరులు పాల్గొన్నారు.

# అపద సమయంలో అండగా ఉంట

## - ఎమ్మెల్యే తుడీ మేఘ రెడ్డి - పలు మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం



**రేవల్లి మేజర్ న్యూస్:** మండలం నాగాపూర్ గ్రామం లో ఉన్న బోయ పసుల పర్వతాలు (55 సం..లు) మరణించడం జరిగింది. ఈ విషయాన్ని మన ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి దృష్టికి తీసుకుపోగా మండల ఇన్చార్జ్ సత్యశీల రెడ్డి ద్వారా గ్రామ కాంగ్రెస్ నాయకుల చే 5000 రూపాయలు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షుడు మధు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు సుల్తాన్ అలీ, ప్రతాప్ రెడ్డి, వెంకటస్వామి, శ్రీశైలం, సుబహాన్, సభ్యులు నాగులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలపరిధిలోని చెన్నారం గ్రామంలో కురువ చిన్న బిరయ్య( 50) సంవత్సరాలు, గాజుల బాబు (68) సంవత్సరాలు, వడ్ల జంగయ్య( 70) సంవత్సరాలు,సోమవారం నాడు మరణించడం జరిగింది వారి మృతి వివరాలు స్థానిక నాయకులు ఉమ్మడి మండలాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు ఎంపర్వతాలు,ఎంపీటీసీ వల్లమ్మ శాంతయ్య, సోషల్ మీడియా రాంచందర్,ద్వారా తెలుసుకున్న ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి,మండల ఇన్చార్జ్ సత్యశీల రెడ్డి ద్వారా ముగ్గురు మృతుల కుటుంబ సభ్యులకు ఒక్కొక్కరికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో బంకల కూర్మయ్య, బంకల వెంకటయ్య ,%ఎం% మొయిన్, పెద్ద బిరయ్య, జంగం రాములు, సాకలి బాలస్వమి, కురువ రాజు ,బంకల విష్ణు, కర్నాలు రాములు, బైండ్ల నాగయ్య, బి. శాంతయ్య, శ్రీను వాసులు, కాంగ్రెసు పార్టీ గ్రామ పెద్దలు, నాయకులు పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల పరిధిలో అన్ని గ్రామాల ప్రజలకు ఎమ్మెల్యే తుడి మేఘ రెడ్డి అందుబాటులో అండగా ఉంటూ,వారికి తగు సహాయం చేసే విధంగా సిద్దంగా ఉన్నట్లు చెప్పారు

# అయిజలో క్రిస్మస్ సందర్భంగా పూర్వ విద్యార్థులు పండ్లు పంపిణీ



**ఐజ మేజర్‌న్యూస్:** అయిజ మున్సిపాలిటీ పరిధిలోని వివిధ హాస్పిటల్స్‌లో యాచకులకు, అనాథలకు, యేసుక్రీస్తు పుట్టిన (క్రిస్మస్) పర్వదినాన్ని పురస్కరించుకుని పండ్లు,బ్రెడ్డు పంపిణీ చేయడం జరిగింది. సోమవారం యేసుక్రీస్తు పుట్టినరోజు సందర్భంగా అయిజ జెడ్ పి హెచ్ ఎస్ 10వ తరగతి 2009 బ్యాచ్ పూర్వ విద్యార్థులు అయిజలోని హాస్పిటల్స్ నందు రోగులకు, రోగుల సహాయకులకు అయిజ పరిసరాల్లో ఉన్న యాచకులకు, అనాథలకు పండ్లు, బెడ్లు అందజేశారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు మాట్లాడుతూ ఇలా ప్రతి క్రిస్మస్‌కు పేదలకు సహాయం చేస్తున్నాము. మేము మొదలు పెట్టి సుమారు ఇది 6వ సారి ఇలా చేయడం ఇంకా చేస్తాము అని తెలిపారు. ప్రతి ఒక్కరూ ఇలా ఒకరికొకరు యేసు క్రీస్తు లాగా (యేసుక్రీస్తు లేని వారికి ఎలాగైతే సహాయం చేశారో అలాగే) మనం కూడా ఇతరులకు సహాయం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు చంటి, నక్క చంద్రశేఖర్, ప్రేమరాజు యాపదిన్నె, భాష, దేవదానం, రాజు, ఉదయ్ కుమార్, నక్క ప్రవీణ్, మహేష్, ప్రసాద్, రాజేష్, ప్రశాంత్, జాషువా మొదలగు వారు పాల్గొన్నారు.

# మనువాదానికి వ్యతిరేకంగా ఉద్యమించాలి : కెవిపిఎస్



**పాలమూరు మేజర్ న్యూస్ :** ప్రజల మధ్య అసమానతలు సృష్టించే మనువాద విధానాలకు వ్యతిరేకంగా దళిత బహుజనులు ఐక్యంగా ఉద్యమించాలని కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం కురుమయ్య అన్నారు. సోమవారం స్థానిక ఆర్టీసీ బస్టాండ్ ఎదురుగా కెవిపిఎస్ (కుల వివక్ష వ్యతిరేక పోరాట కమిటీ) ఆధ్వర్యంలో మనుస్మృతి పత్రాలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న మహడ్ చెరువులోని నీటిపై దళితులకు హక్కు ఉందని చాటి చెప్పి మను స్మృతి పత్రాలను దగ్ధం చేశారని గుర్తు చేశారు. బిజెపి అధికారంలోకి వచ్చాక అంబేద్కర్ రాసిన రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. మెజార్టీ ప్రజల హక్కులను కాలరాసే మన స్మృతి విధానాలను కేంద్రంలోని బిజెపి అమలు చేస్తుందని ఆరోపించారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో దళితులు మహిళలపై దాడులు హత్యలు పెరిగిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ చట్టాన్ని నిర్వీర్యం చేసేందుకు కుట్ర చేస్తుందన్నారు. ప్రభుత్వ రంగాన్ని ధ్వంసం చేస్తూ ప్రైవేట్ రంగాన్ని ప్రోత్సహించే బిజెపి విధానాలను వ్యతిరేకించాలన్నారు. కార్యక్రమంలో సిఐటి జిల్లా కార్యదర్శి ఎన్. కురుమూర్తి,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ప్రశాంత్, కె పి ఎస్ పట్టణ అధ్యక్షులు సత్యం, నాయకులు వేణు, భరత్, నందు పాల్గొన్నారు.

## ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సాధ్యం

### - ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి

### - వైభవంగా హనుమాన్ స్వాముల ఇరుముడులు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఆధ్యాత్మికతతో శాంతియుత జీవనం సాధ్యమని నాగర్ కర్నూల్ ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి అన్నారు. సోమవారం హనుమాన్ స్వాముల ఇరుముడి కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ప్రతి వ్యక్తి సహకార గుణాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా 45 రోజులు కఠిన కఠోర దీక్షతో చేపట్టిన హనుమాన్ మాలాధారణ స్వాముల ఇరుముడి కార్యక్రమం మండల కేంద్రంలోని హనుమాన్ దేవాలయంలో గురు స్వాముల ఆధ్వర్యంలో ఇరుముల కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఈసందర్భంగా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఇరుముడుల అనంతరం హనుమాన్ స్వాములను మండల పురవీధుల గుండా భజనలతో ఊరేగింపు నిర్వహించారు అనంతరం హనుమాన్ స్వాములు గురు స్వాములతో కలిసి మద్దిమడుగు పబ్బతి ఆంజనేయ స్వామి దేవాలయ సన్నిధానానికి బయలుదేరి వెళ్లారు ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాముల కుటుంబ సభ్యులు బంధువులు ప్రజా ప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు భక్తులు పాల్గొన్నారు.

## పుట్టినరోజు సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్లకు పండ్లు, బెడ్లు, పంపిణీ



**కౌకుంట్ల మేజర్‌న్యూస్:** కౌకుంట్ల మండల కేంద్రంలోని ముచ్చింతల గ్రామానికి చెందిన ప్రముఖ అడ్వకేట్ ఆర్.ఆర్. మన్యం కూతురి మనస్వి పుట్టినరోజు సందర్భంగా దేవరకద్ర ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పేషంట్లకు పండ్లు బ్రెడ్లు పంపిణీ చేయడం జరిగింది.

## రామాలయంలో చోరీ



**మేజర్ న్యూస్:** మండల కేంద్రంలో మరో గుడిలో చోరీ జరిగింది వారం రోజుల వ్యాధిలోనే రెండు గుళ్లలో దొంగతనం జరిగింది ఈనెల 18వ తేదీన బెక్కెం గ్రామంలోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో దొంగతనం అదేవిదంగా నిన్న ఆదివారం రాత్రి సమయంలో దగడపల్లి గ్రామంలో గల రామాలయం గుడిలో గుర్తుతెలియని దుండగులు చొరబడి గర్భగుడిలో ఉన్న మూడు వెండి కిరటాలు ఒక శఠగోపురం మరియు ఎనిమిది మాసాలు అమ్మవారి పుస్తెలు దొంగలిచుక పోయారని గ్రామస్తులు తెలిపారు అట్టి విషయంపై కేసు నమోదు చేసి క్లూస్ టీంను పిలిపించి విచారణ కొనసాగిస్తామని ఎస్ఐ ఓబుల రెడ్డి విలేకర్ల సమావేశంలో తెలిపారు

## ఘనంగా ప్రముఖ వ్యాపారవేత్త, నిర్మాత డా. నాగం తిరుపతి రెడ్డి జన్మదిన వేడుకలు







**రేవల్లి మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని నాగపూర్ గ్రామానికి చెందిన ప్రముఖ వ్యాపారవేత్త, రాజకీయ నాయకులు, విజన్ గ్రూప్ అధినేత డా.నాగం తిరుపతి రెడ్డి తన జన్మదిన వేడుకలు తన కార్యాలయంలో నిర్వహించారు.నాగం తిరుపతి రెడ్డి సతీసమేతంగా పూజ కార్యక్రమాలు నిర్వహించి అనంతరం కేక్ కట్ చేసారు. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి సతీసమేతంగా హాజరయ్యారు. రావుల చంద్రశేఖర్ రెడ్డి వచ్చి శుభాకాంక్షలు తెలియజేసారు. వనపర్తి నియోజక వర్గం నుండి రాజకీయ ప్రముఖులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా విజన్ గ్రూప్ 2024 డైరీ, క్యాలండర్‌ను మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి గారి చేతుల మీదుగా ఆవిష్కరించారు. అనంతరం డా.నాగం తిరుపతి రెడ్డి మాట్లాడుతూ.మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి కి, కార్యక్రమానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసారు. తాను ఇప్పటి వరకు చేస్తున్న సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తానని, అందరికీ సేవ చేసే ఆ భాగ్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరుకున్నారు. ఈ సంవత్సరం నాలుగు వెంచర్లతో పాటు మంచి కంటెంట్ ఉన్న సినిమా కూడా చేస్తానని తెలిపారు. డైరెక్టర్, 100 కోట్లు, తీన్ మార్ ఖాన్ వంటి చిత్రాలతో నిర్మాతగా మంచి గుర్తింపు తెచ్చుకున్న నాగం తిరుపతి రెడ్డి త్వరలోనే తన నాలుగో ప్రాజెక్టును ప్రారంభించబోతోన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే తెలియజేయనున్నారు. ఈ కార్యక్రమంలో నాగం తిరుపతిరెడ్డి సొంత గ్రామం నాగపూర్ నుండి అలాగే వనపర్తి నియోజకవర్గం నుండి కార్యకర్తలు రాజకీయ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

## మాజీ ప్రధానమంత్రి అటల్ బిహరి వాజ్ పాయ్ జయంతి సందర్బంగా రక్త ధాన శిబిరం



**అయిజ మేజర్ న్యూస్ :** భారతీయ జనతాపార్టీ ఆధ్వర్యంలో, రెడ్ క్రాస్ సొసైటీ వారి సహకారంతో, మెగా రక్తదాన శిబిరాన్ని ఏర్పాటు చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి జోగులాంబ గద్వాల జిల్లా అధ్యక్షులు ఎస్.రామచంద్ర రెడ్డి పాల్గొని, రక్తదానం చేసి, వారు మాట్లాడుతూ,ఈ రక్తదాన శిబిరాన్ని వరుసగా 6 సార్లు నిర్వహించడం జరిగింది. సోమవారం ఈ రక్తదాన శిబిరంలో, 106 మంది రక్త యూనిట్లను సేకరించడం జరిగింది.ఎక్కువ సార్లు రక్తదానం చేసిన వారికి రెడ్ క్రాస్ సొసైటీ వారు సన్మానించడం జరిగింది.రక్తదానం చేయడం అంటే ఓ మనిషికి జీవనదానం చేయడమే.రక్తదానం చేయడం వల్ల బలహీనతకు దారితీస్తుందని చాలా మంది అనుకుంటుంటారు. అలాగే అనేక వ్యాధులకు దారితీస్తుందని అపోహ పడుతుంటారు. అయితే రక్తదానం అనేది మనందరి సామాజిక బాధ్యత. ఆసుపత్రికి వెళ్ళే ప్రతి ఏడుగురిలో ఒకరికి రక్తం అవసరమవుతుంది. కొన్నిసార్లు రక్తం దొరక్క చాలా మంది మరణిస్తున్నారు. అభివృద్ధి చెందిన దేశాల్లో కూడా రక్తదానం చేయడంలో చాలా పెద్దగా నిరాకరిస్తున్నారు.మీరు రక్తదానం చేసినప్పుడు మీ మొత్తం హృదయ ఆరోగ్యం మెరుగుపడుతుంది. రక్తంలో ఇనుము మొత్తాన్ని తగ్గించడానికి రక్తదానం సహాయపడుతుంది. రక్తదానం చేయడం వల్ల ఎక్కువ ప్రయోజనం పొందుతారు.ఇది ఒక జీవితాన్ని కాపాడుతుంది. ఆరోగ్యంగా ఉన్న మనమందరం వైద్యపరంగా సలహా ఇవ్వనంత వరకు రక్తదానం చేయవచ్చు ఒక జీవితాన్ని రక్షించడంలో సహాయపడుతుంది అని అన్నారు.ఈ కార్యక్రమానికి రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా ఉపాధ్యక్షులు యండి తాహెర్, బిజెపి జిల్లా, వివిధ మండలల, వివిధ పట్టణ నాయకులు అన్ని మోర్చా నాయకులు, ఉపాధ్యాయ వర్గం, యువకులు, పట్టణ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలి..

### - బీఆర్ఎస్ యువత మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్




**రాజాపూర్, మేజర్ న్యూస్ :** యువకులు క్రీడల పట్ల మక్కువ పెంచుకోవాలని, లక్ష్యంతో రాణిస్తూ క్రీడల్లో ప్రతిభ కనబరచాలని భారత రాష్ట్ర సమితి రాజాపూర్ మండల యువత విభాగం మండల ప్రధాన కార్యదర్శి విజయ్ రాథోడ్ పేర్కొన్నారు. సోమవారం రాజాపూర్ మండలంలోని అగ్రహారం పొట్లపల్లి గ్రామ శివారులో ఏజీ బీ సూపర్ సిక్స్ క్రికెట్ టోర్నమెంట్ కు ట్రోఫీలను స్పాన్సర్ చేసిన విజయ్ రాథోడ్ ను పలువురు క్రీడాకారులు సన్మానించారు. ఈ సందర్భంగా విజయ్ రాథోడ్ మాట్లాడుతూ ప్రతి క్రీడాకారుడు గెలుపు ఓటములను సమానంగా స్వీకరిస్తూ లక్ష్యం దిశగా అడుగులు వేయాలని కోరారు. గ్రామ స్థాయి, మండల స్థాయి టోర్నమెంట్లలో ప్రతిభ కనబరుస్తూ జిల్లా, రాష్ట్రస్థాయిలలో నిర్వహించే క్రీడల్లో సైతం పాల్గొనేందుకు క్రీడాకారులు లక్ష్యం పెట్టుకోవాలని ఈ సందర్భంగా క్రీడాకారులకు విజయ్ రాథోడ్ సూచించారు. అనంతరం విన్నర్, రన్నర్‌లుగా గెలుపొందిన క్రీడాకారులకు అందజేశారు. ఈ క్రీడా పోటీల్లో పలువురు నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన కౌకుంట్ల మండల ఉపసర్పంచ్ యువసేన సభ్యులు



**కౌకుంట్ల మేజర్ న్యూస్:** దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డినీ కలిసిన కౌకుంట్ల మండల ఉపసర్పంచ్ యువసేన సభ్యులు. సోమవారం ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి స్వగ్రామం ధమగ్నాపూర్‌లో మర్యాదపూర్వకంగా కలిసి, శాలువాతో సన్మానించిన కౌకుంట్ల మండల ఉపసర్పంచ్ యువసేన సభ్యులు, నీలి నర్సింలు ,నజీర్, అఖిల్, నసీర్, యాకూబ్ ,తదితరులు పాల్గొన్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించాలంటూ ఎమ్మెల్యే జిఎంఆర్‌కి వినతిపత్రం అందజేత



**దేవరకద్ర మేజర్‌న్యూస్:** దేవరకద్ర నియోజకవర్గం దేవరకద్ర మండల కేంద్రంలోని ప్రజల వ్యాపారస్తుల సమస్యల పైన సోమవారం నాడు దేవరకద్ర నియోజకవర్గం ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి. ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసులో ప్రజలు వ్యాపారస్తులు వారిని కలిసి దేవరకద్రలో రైల్వే గేటు సమస్య వల్ల చాలా ఇబ్బందికరంగా ఉందని వ్యాపారాలు దెబ్బతి0టునయని రాకపోకలు లేకపోవడం ద్వారా ఎన్నో విధాలుగా నష్టపోతున్నామని కావున సమస్యల పైన పరిష్కరించాలంటూ త్వరగా అండర్ గ్రౌండ్ బ్రిడ్జి ఏర్పాటు చేసి ప్రజల వ్యాపారస్తుల సమస్యలు పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాల0టు వారికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రజలు వ్యాపారస్తులు తదితరులు పాల్గొన్నారు.అనంతరం బస్వాపూర్ గ్రామంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు రాజేందర్ గౌడ్.గారి కుమార్తె ఎంగేజ్మెంట్ కార్యక్రమానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించరు.

## ఘనంగా వాజపేయి జన్మదిన వేడుకలు



**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మాజీ ప్రధాని అటల్ బీహార్ వాజ్ పేయ్ జన్మదిన సోమవారం మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ప్రభుత్వ ఆస్పత్రిలో రోగులకు పండ్లు బెడ్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎన్ రాజేశ్వర్ మాట్లాడుతూ దేశ ప్రజల సంక్షేమం కోసం కృషి చేసిన వాజ్ పేయ్ ప్రతి ఒక్కరికి ఆదర్శప్రాయుడని కొనియాడారు దేశ అభివృద్ధి కోసం ఎంతో పాటుపడిన మహోన్నత వ్యక్తి అని వారు అన్నారు ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు కావాలి లాలు బీజేవైఎం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లె తిరుపతి మండల ప్రధాన కార్యదర్శి శేఖర్ నాయకులు వెంకటరెడ్డి అంజి విష్ణు రాములు అరవింద్ మల్లేష్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల జిల్లా కేంద్రంలోని ఎం.బీ చర్చిలలో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలు లో ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంధాలయ చైర్మన్ జంబు రామన్ గౌడ్, ఎంపీపీ విజయ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు కౌన్సిలర్ మహేష్, మురళి , బిఆర్ఎస్ పార్టీ నాయకులు ధర్మ నాయుడు, మన్యం, వెంకటేష్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నూతన గృహ ప్రవేశానికి హాజరైన ఎంపీ మన్నే



**నవాబుపేట్ మేజర్‌న్యూ స్ :** మండల పరిధిలోని ఊరంచు తండా సర్పంచ్ తనయుడు బి.ఆర్.ఎస్. సీనియర్ నాయకులు మాజీ మార్కెట్ డైరెక్టర్ శంకర్ నాయక్ నూతన గృహప్రవేశంనవాబు పేట్ మండల కేంద్రంలో మహబూబ్నగర్ ఎంపీ మన్నే శ్రీనివాస్ రెడ్డి పాల్గొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో బీఆరెస్ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# యువకులు క్రీడల్లో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు : ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**మక్తల్, రూరల్ మేజర్ న్యూస్:** మక్తల్ పట్టణంలో శ్రీ పడమటి ఆంజనేయ స్వామి జాతర సందర్భంగా, మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి సౌజన్యంతో, 24 ,25 తేదీలలో ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో నిర్వహించిన మక్తల్ నియోజకవర్గం సాయి యువకుల కబడ్డీ పోటీలలో మక్తల్ నియోజకవర్గంలోని 24 గ్రామాల జట్లు పాల్గొనగా, నిర్వహించిన పోటీలలో, గెలుపొందిన విజేతలకు ఈనెల 25న ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి చేతుల మీదుగా ప్రథమ స్థానం పొందిన నేరడగం కబడ్డీజట్టుకు నగదు బహుమతి రూ .15000 వేలు, ట్రోఫీని, అలాగే ద్వితీయ స్థానం పొందిన పెద్దకడుమూర్ కబడ్డీ జట్టుకు నగదు రూ. 10000 వేలు ట్రోఫీని తన చేతుల మీదుగా బహుమతులను అందించి, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి మాట్లాడుతూ... యువకులు క్రీడలలో రాణిస్తే ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని తల్లిదండ్రులను ఇబ్బంది పెట్టకుండా కష్టపడి పని చేస్తూ తల్లిదండ్రులను పోషించాలని తమ జీవితాన్ని సుఖమయం చేసుకోవాలని చెడు అలవాట్లకు దూరంగా ఉండాలని యువకులకు అన్ని రకాలుగా అండగా ఉంటానని ఈ స్టేడియం గ్రౌండ్ ను రెండు, మూడు నెలలలో దీనిని పూర్తి చేసి క్రీడాకారులకు అందుబాటులో ఉంచుతానని, కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కబడ్డీ పోటీలను విజయవంతంగా నిర్వహించిన విశ్రాంత పీఈటి బి .గోపాలమును, ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపేట జిల్లా డివైస్ ఓ వెంకటేష్ శెట్టి ని,పీఈటీలు ఎన్ .రాఘవేందర్, సి .అమ్రేష్, భీమ్ రెడ్డి, ఎస్ .రమేష్ కుమార్, కె .రాకేష్, షాబుద్దీనులను శాలువాలతో ఘనంగా సన్మానించి అభినందించారు. విశ్రాంత పిఈటి బి.గోపాలం మాట్లాడుతూ క్రీడాభిమాని, క్రీడా బంధువు, స్వయానా క్రీడాకారుడైన, ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి యువకులను ప్రోత్సహించుటకు, యువకులలో క్రీడా చైతన్యాన్ని నింపుటకు, కబడ్డీ పోటీలను తన సొంత ఖర్చులతో నిర్వహించినందుకు, ఆయనకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఎమ్మెల్యేని శాలువా, జ్ఞాపికతో విశ్రాంత పీఈటి, బి.గోపాలం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో క్రీడాకారులు యువకులు పాల్గొన్నారు.

# భవన నిర్మాణ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

## - సిఐటియు రాష్ట్ర నాయకులు కిల్లే గోపాల్



**పాలమూరు మేజర్‌న్యూస్:** భవన నిర్మాణకార్మికుల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర నాయకులు కిళ్ళే గోపాల్ అన్నారు. జిల్లా కేంద్రంలోని మెట్టుగడ్డ ఇండస్ట్రియల్ ఏరియాలోని తెలంగాణ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయంలో సోమవారం జరిగిన ఆ సంఘం పట్టణ నాలుగో మహాసభలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటైన కాంగ్రెస్ ప్రభుత్వం భవన నిర్మాణ కార్మిక సంక్షేమ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ క్లైములు తక్షణమే పూర్తి చేయాలని, భవన నిర్మాన రంగం మెటీరియల్ ధరలు తగ్గించాలని, ఇసుకను ప్రభుత్వమే సరఫరా చేయాలని, భవన నిర్మాణ కార్మికులకు భీమా కార్డులు అందరికీసరఫరా చేయాలని ,మట్టి పునాది సాధారణ కార్మికులకు భీమా వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. మహాసభల్లో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ కురుమూర్తి, కూడా చైర్మన్ గంజి వెంకన్న, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు గోనెల రాములు,నాయకులు యాదయ్య పడమటి రాజు పాల్గొన్నారు.

**భవన నిర్మాణ కార్మిక సంఘం పట్టణ కమిటీ ఎన్నిక..** తెలంగాణ భవన కార్మిక సంఘం పట్టణ కమిటి అధ్యక్ష కార్యదర్శులుగా పడాల వెంకటయ్య, ప్రధాన కార్యదర్శిగా వర్ధగాలన్న, కోశాధికారిగా వాస సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా కందూరు నాగయ్య, సహాయ కార్యదర్శిగా వెంకట్ రాములు, రాజ్ కుమార్, జాగారం చెన్నయ్య, ప్రచార కార్యదర్శిగా జుర్రు సత్యం, సలహాదారులుగా వరద లక్ష్మయ్య, కార్యవర్గ సభ్యులుగా గోపాల్, సోమ్లు నాయక్, దస్తగిరి, కృష్ణయ్య, రాములు, మాసయ్య, ఆంజనేయులు, రాజు, శ్రీను, గౌరవాధ్యక్షులుగా ఎర్ర వెంకటయ్య తదితరులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు

# బహుజన సేన ఆధ్వర్యంలో మనుస్మృతుల దహనం



**గద్వాల మేజర్ న్యూస్:** బహుజన సేన, కుల నిర్మూలన పోరాట సమితి, బహుజన రాజ్యసమితి, సిపిఐ, ఎస్సీ ఎస్టీ ఉపాధ్యాయ, సంఘాల నాయకులు సోమవారం పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో మనుస్మృతులను దహనం చేశారు. వారు మాట్లాడుతూ శూద్రులు వేదాలు చదవరాదని కళ్ళెదురుగా నీళ్లు ఉన్న గుక్కెడు నీళ్లు తాగడానికి వీలు లేకుండా మనుషులను పశువుల కంటే హీనంగా చూస్తూ మహిళలను నిర్ధాక్షణంగా అణిచివేతకు గురిచేసిన మను స్మృతులను 1927 డిసెంబర్ 25న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ మహారాష్ట్ర నడివీధుల్లో తగలబెట్టారని, అంబేద్కర్ ఆశయ సాధనలో భాగంగా నేడు .. బహుజనసేన ఆధ్వర్యంలో మనుధర్మశాస్త్ర ప్రతులను గద్వాల జిల్లా అంబేద్కర్ చౌరస్తాలో వివిధ ప్రజా సంఘాలు మేధావులతో కలిసి తగలబెట్టే కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన జిల్లా అద్యక్షులు దానయ్య , బహుజన రాజ్య సమితి జిల్లా అద్యక్షులు వాల్మీకి.వినోద్ కుమార్, కెవిన్పిఎస్ జిల్లా అద్యక్షులు రవి కుమార్, బామ్ సేఫ్ రామకృష్ణ, ఉపాధ్యాయులు, దళిత ఐక్య వేదిక అద్యక్షులు ఆర్. మోహన్, డిటీఎఫ్ జిల్లా నాయకులు ప్రవీణ్ కుమార్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఆంజనేయులు, ఇమ్మానియేల్, టీజీ రాజు, సిద్దార్థ కృష్ణ, ఉదయ కిరణ్, వంశీ, మహేందర్ , రంగస్వామి, రవి కుమార్, రైల్వేరాజు, ఎస్సీ ఎస్టీ ఉపాద్యాయ సంఘం రాష్ట్ర నాయకులు ఆర్ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

# మద్దిమడుగుకు తరలి వెళ్లిన హనుమాన్ భక్తులు



**లింగాల, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన లింగాలలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయంలో హనుమాన్ మాల ధరించిన స్వాముల ఇరుముడి కార్యక్రమం సోమవారం కన్నుల పండుగ జరిగింది. నల్లమల అటవీ ప్రాంతంలోని మద్దిమడుగు లో వెలిసిన పబ్బతి ఆంజనేయస్వామిని కొలుస్తూ 41 రోజులపాటు కఠినమైన నియమనిష్టలతో దీక్షలు తీసుకున్న హనుమాన్ స్వాములు సామూహికంగా ఉదయం సాంప్రదాయ రీతిలో భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించిన పిదప హెూమం చేశారు. అనంతరం లింగం గురు స్వామి ఆధ్వర్యంలో ఇరుముడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజలు అధిక సంఖ్యల హాజరై భక్తిశ్రద్ధల పూజలు చేశారు. దాతల సహకారంతో అన్నదానం చేశారు. అదేవిధంగా మండల పరిధిలోని వివిధ గ్రామాలలో కూడా మాలాధారణ గావించిన హనుమాన్ భక్తులు ఇరుముడి కట్టుకొని మద్దిమడుగులో నిర్వహించే బ్రహ్మోత్సవాలలో పాల్గొనడానికి తరలి వెళ్తుండడంతో ఆయా గ్రామాలలో హనుమాన్ నామస్మరణ,సంకీర్తనలతో మారు మ్రోగింది.

# ఘనంగా క్రిస్మస్ వేడుకలు

**– వాక్య సందేశాన్ని అందించిన పాస్టర్ భాస్కర్**














**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలోని యం.బి చర్చి ఆధ్వర్యంలో క్రైస్తవులు సోమవారం ఘనంగా క్రిస్మస్ వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పాస్టర్ వి.యస్. భాస్కర్ ముఖ్య సందేశకులుగా మాట్లాడుతూ క్రీస్తు పుట్టుకను గురించి సందేశాన్ని అందించారు. పాపులను రక్షించులపై ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చాడని అన్నారు. ఈ లోకంలో ప్రతి ఒక్కరూ ఇతరులపై ప్రేమతో వెలగాలని, శాంతి నీకు నెలకొల్పడానికి మాత్రమే ప్రభువైన ఏసుక్రీస్తు ఈ లోకంలోకి వచ్చాడని తెలిపారు. అనంతరం సంఘ పెద్దలు, పిల్లలు, మహిళలు అందరూ కలిసి క్రిస్మస్ కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబి చర్చి చైర్మన్ కె.ఎస్. జోసెఫ్, వైస్ చైర్మన్ బి.ఎన్. సంపత్ కుమార్, సెక్రటరీ పి. సంపత్ కుమార్, సంఘ పెద్దలు బి.ఎన్.ఎలియా , బి.ఈ. విజయ్ కుమార్, దయానంద్, హనీ, సామెల్, ప్రదీప్ కుమార్, దాని జయసింహ, మహిళలు, సంఘస్తులు అందరూ పాల్గొన్నారు.

**పానగల్ (మేజర్ న్యూస్):** మండల కేంద్రంతో పాటు మండల పరిధిలోని వెంగళాయిపల్లి, కేతేపల్లి తదితర గ్రామాలలో సోమవారం క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని ఫిలిదెల్ఫియా చర్చిలో క్రిస్మస్ పండుగ సందర్భంగా క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థన నిర్వహించారు. పాస్టర్లు అమర్ కుమార్, దయామని లు పాల్గొని పండగ ఉద్దేశించి మాట్లాడారు, ప్రజలు బాగుండాలని జీసెస్ ను ప్రతిరోజు ప్రార్థించాలని కోరారు, అనంతరం నిర్వాహకులు ఏర్పాటు చేసిన క్రిస్మస్ కేక్ ను కట్ చేసి పండగ శుభాకాంక్షలు తెలిపారు, మండలంలోని వెంగళాయి పల్లి, కేతేపల్లి చర్చిలలో క్రిస్టియన్లు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు.

**అయిజ మేజర్‌న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లా ఐజ పట్టణంలో సోమవారం క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని టపాసులు పేలుస్తూ చిన్నలు పెద్దలు ర్యాలీ నిర్వహించి పాటల పాడుతూ ఆనందంగా క్రీస్తును గురించి ప్రజలకు వివరించారు. అనంతరం ఉదయం 10 గంటలకు ఎం.బి బేతేలు చర్చిలో సంఘ పెద్దలు, కమిటీ పెద్దల ఆధ్వర్యంలో చర్చి ఫాదర్ రెవరెండ్ సీమోను అధ్యక్షతన క్రిస్మస్ పర్వదినాన్ని ప్రజలతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన హైదరాబాద్ వాస్తవ్యులు ఫాదర్ రెవరెండ్ బాలు ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతిమనిషి ఆత్మీయంగా దేవునికి సమర్పించుకోవడం క్రిస్మస్ అన్నారు. క్రీస్తు పుట్టుకతోనే మానవాళికి పాప విమోచన కలిగిందని తెలిపారు. అనంతరం క్రీస్తు జన్మదిన సందర్భంగా బైబిల్ క్విజ్ పోటీలు మరియు బైబిల్ గుర్చి ఎగ్జామ్స్ జరిగాయి గెలుపొందిన వారికి ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. అలాగే స్త్రీలు పురుషులు సంఘస్తులు కలిసి క్రీస్తు జన్మదినాన్ని పురస్కరించుకొని కేక్‌కట్ చేశారు. 15వవార్డ్ కౌన్సిలర్ రాణెమ్మ భర్త లేని వితంతువులకు చీరలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో ఐజ ఎస్సీ కాలనీ యువత క్రైస్తవులు విద్యార్థులు పాల్గొన్నారు.

***క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో పాల్గొన్న సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు***

**అయిజ రూరల్ న్యూస్ :** జోగులాంబ గద్వాల్ జిల్లా అయిజ మండలం ఉప్పల గ్రామంలో క్రిస్మస్ నూతన సంవత్సర సందర్భంగా అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ఆధ్వర్యంలో ఉప్పల ప్రీమియర్ లీగ్-3 ను అయిజ మండల సింగిల్ విండో మాజీ అధ్యక్షులు సంకాపురం రాముడు ప్రారంభోత్సవం చేశారు. అనంతరం రాముడు మాట్లాడుతూ యువకులు ఆరోగ్యంగా ఉండాలంటే వ్యాయామంతో పాటు ఆటలకు ప్రాధాన్యతను ఇవ్వాలని ఇలాంటి పండగల సందర్భాల్లో ఉత్సాహంగా ఉన్న సంఘ ఆరోగ్యంగా ఉండడానికి ఆటలు దోహదపడతాయని పాటలు తెలిపారు. ఈ కార్యక్రమంలో నౌరోజి క్యాంప్ సర్పంచ్ భద్రయ్య, వేణి సోంపురం సర్పంచ్ నర్సోజి, ఉప్పల మాజీ సర్పంచ్లు , భాస్కర్ గౌడ్ , లక్ష్మన్న, ఉప్పల తిమ్మారెడ్డి వీర బాబు, నర్సింహులు, క్రికెట్ యువత, రాముడన్న సైన్యం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

**మిడ్జిల్ మేజర్ న్యూస్ :** మండల కేంద్రము తో పాటు పల్లెల్లోని చర్చిల్లో క్రైస్తవులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చిలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు నిర్వహించిన ప్రత్యేక ప్రార్థనల్లో క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఏసు ప్రభును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవ భక్తి గీతాలు కీర్తనలు ఆలకించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు ఈ కార్యక్రమంలో పాస్టర్లు క్రైస్తవులు పాల్గొన్నారు

**దేవరకద్ర మేజర్ న్యూస్:** మండల కేంద్రములోని సోమవారం నాడు క్రైస్తవుల ప్రత్యేక పండుగ ఏసుక్రీస్తు జన్మ దినం సందర్భంగా క్రైస్తవులు చర్చిలలో. వారి గృహాలలో. ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం మూడు గంటల వరకు ప్రత్యేక ప్రార్థనల్లో పస్టర్ల ద్వారా కీర్తనలు చేపట్టారు. క్రైస్తవులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు ఏసు ప్రభును కొలుస్తూ భక్తులు ఆలాపించిన దైవ భక్తి గీతాలు కీర్తనలు ఆలకించారు. ఈ సందర్భంగా పాస్టర్లు ఏసుక్రీస్తు జన్మదిన విశిష్టతను వివరించారు. అనంతరం కేకులు కట్ చేసుకుని ఒకరికి పెంచుకున్నారు. ఈ కార్యక్రమంలో క్రైస్తవులు.బోజన్న .పాస్టర్ రమేశ్ . సత్యపాల్ . సత్యన్న . తదితరులు పాల్గొన్నారు పాల్గొన్నారు.

**అలంపూర్ మేజర్ న్యూస్::** అంబేద్కర్ కాలనీలో క్రిస్మస్ వేడుకలను ఆ కాలానికి చెందిన హేమ కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలను నిర్వహించారు, కాలనీలో క్రిస్మస్ వేడుకల సందర్భంగా క్రీస్తు శిలాఫలకము ఇంటింటికి తిరిగి పిల్లపాపలతో ఘనంగా వేడుకలను నిర్వహించారు. అలాగే అల్లంపూర్ లోనే సంతోష్ నగర్ సంత మార్కెట్ న్యూ క్లాస్ కాలనీలో క్రిస్మస్ వేడుకలను ఆయా పాస్టర్ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా ఆయా కాలంలోనే పాస్టర్లు క్రిస్మస్ వేడుకల సందర్భంగా ఉదయానే కేక్ కట్ చేసి ప్రార్థన మందిరంలో భక్తులకు క్రిస్మస్ వేడుకలను ప్రత్యేకంగా శుభాకాంక్షలు తెలిపారు.

**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణం లోని ప్రభుత్వ ఆసుపత్రిలో సోమవారం క్రిస్మస్ పండగ ను పురస్కరించుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు, మాజీ సర్పంచ్ ఆనంద్ కుమార్, కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా అద్యక్షులు మల్లెపల్లి జగన్ లు క్రైస్తవులతో కలిసి బాలింతలు, రోగులకు పండ్లు పంపిణీ చేశారు. యేసు క్రీస్తు మార్గం అనుసరించాలన్నారు, ఈ కార్యక్రమంలో ప్రసాద్, ఆనంద్, దాసు తదితరులు ఉన్నారు.

**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** క్రిస్మస్ పండుగ సందర్భంగా శ్రీ రంగాపూర్ మండల కాంగ్రెస్ నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో మండలంలోని పలు గ్రామాలలో క్రిస్మస్ వేడుకలు ఘనంగాలి నిర్వహించారు. మొదటగా వెంకటాపూర్ గ్రామంలోని చర్చిలిలో పాల్గొన్నారు.ప్రార్థన అనంతరంలి మండల నాయకులకు శాలువా లతో సన్మానం చేశారు. తర్వాత కేక్ కటింగ్ చేశారు. అటునుంచి శ్రీ రంగాపూర్ గ్రామం లోని చర్చిలో పాల్గొని, కేక్ కటింగ్‌లి చేసి అక్కడి నుండి తాటిపాముల గ్రామం లోని చర్చిలో ప్రార్థనలు ముగించుకొని కేక్ కటింగ్‌లి చేసి, క్రైస్తవ సోదరులకు మరియు చిన్నారులకు అరటిపండ్లు పంపిణీలి చేశారు. ఆ తర్వాత భోజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనంతరం పాతపల్లి గ్రామం లోని చింతలకుంట ఆంజనేయ స్వామి టెంపుల్ నందు పాతపల్లి సుదర్శన్ తమ్ముడు కుమారుడి పుట్టినరోజు వేడుకలులోలి పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీ రంగాపూర్ మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి,మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, మండల ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మండల ఎస్సీ సెల్ కోశాధికారి రంజిత్ కుమార్ మరియు ఆయా చర్చి పాస్టర్ లు మరియు ఆయా చర్చి సంఘం పెద్దలు క్రైస్తవ సోదర సోదరీమనులు తదితరులు పాల్గొన్నారు.

***ఎంబీ ఓలివా చర్చిలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్..***

**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో ని ఎంబీ ఓలివా చర్చిలో సోమవారం వనపర్తి పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందు గా ఓలివా చర్చిలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చీర్ల చందర్ క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ప్రపంచ వ్యాప్తంగా క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరుపుకుంటున్నారని ఆయన చెప్పారు. అహింస కు ప్రతి రూపం యేసు ప్రభు అన్నారు. క్రైస్తవ సోదరులు సుఖసంతోషాల తో ఉండాలన్నారు.అంతకు ముందు చర్చిలో పాస్టర్ ఎస్ ఎం జానప్ప ప్రార్థనలు చేశారు. అనంతరం క్రిస్టియన్ లకు స్వీటు బాక్స్ లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సతీష్, పీడీ సుకన్య జయానంద్ యేబు, రవి కుమార్, కమలమ్మ, ప్రేమీల తదితరులు పాల్గొన్నారు.

## సత్య రఘుపాల్ తేనీటి విందుకు హాజరైన పేట ఎమ్మెల్యే పర్ణికరెడ్డి



**నారాయణపేట మేజర్ న్యూస్:** మార్నింగ్ వాక్ లో భాగంగా మూడవ వార్డ్ బిజెపి కౌన్సిలర్ సత్య రఘుపాల్ ఇంట్లో ఏర్పాటు చేసిన తేనేటి విందులో ఎమ్మెల్యే పర్నికా రెడ్డి తోపాటు నారాయణపేట మున్సిపల్ చైర్మన్ భర్త గందె చంద్రకాంత్ కూడా పాల్గొన్నారు

## విజేతలకు బహుమతి అందజేత



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని ఖాన్ దొడ్డి గ్రామంలో శ్రీ తాయమ్మ అవ్వ అమ్మవారి జాతర పురస్కరించుకొని సోమవారం సాయంత్రం పందెపు రాళ్ళ (చేతి రాళ్ళు) పోటీలు నిర్వహించారు. ఆ పోటీలో గెలుపొందిన వారిలో మొదటి బహుమతి రూ 5 వెలు ప్రతాప్ నాగం దొడ్డి, ద్వితీయ బహుమతి రూ 3వెలు అంపయ్య కుక్కునూరు, త్వీతీయ బహుమతి రూ 2వెలు రాము ముడుమాల్ గెలుపుపొందిన వారికి గ్రామ ప్రజలు బహుమతులు అందజేశారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



**జడ్చర్ల మేజర్‌న్యూస్:** జడ్చ ర్ల మున్సిపాలిటీ పరిది లోని 14వ వార్డుకు చెంది న బాలానగర్ బుచ్చయ్య కుటుంబానికి ఎమ్మెల్యే అనిరుద్ రెడ్డి రూ.5వేలు ఆర్థిక సహాయం అందజే శారు. 2 రోజుల క్రితం బాలయ్య మరణించారు. ఆయన కుటుంబాన్ని పలువురు కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనయర్ నాయకులు మాజీ ఎంపీటీసీ లక్ష్మమ్మ, ఆనంద్, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజు, కృష్ణ, రాము, జగదీష్ పాల్గొన్నారు.

## నిప్పంటించుకుని వివాహిత ఆత్మహత్య



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** నిప్పంటించుకుని వివాహిత ఆత్మహత్య చేసుకున్న ఘటన నాగర్కర్నూల్ జిల్లా కల్వకుర్తి పట్టణంలో చోటుచేసుకుంది. సోమవారం ఎస్సై రమేష్ తెలిపిన వివరాలు యూసుఫ్ గూడా, హైదరాబాద్ కు చెందిన ఎండి రజియాను గత మూడు సంవత్సరాల క్రితం కల్వకుర్తికి చెందిన ఫిరోజ్ తో వివాహం అయ్యిందని పేర్కొన్నారు, వివాహ సమయంలో కట్నం ఇచ్చినప్పటికీ, మళ్లీ అదనపు కట్నం కావాలని భర్త ఫిరోజ్, అత్త మామలు వేధించడం మొదలు పెట్టిరని ఎస్సై తెలిపారు, బాధలు భరించలేక సోమవారం ఉదయం 11 గంటల సమయంలో ఇంట్లో ఉన్న కిరోసిన్ తనకు తానుగా ఒంటిపై పోసుకొని నిప్పంటించుకొని ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఎస్సై రమేష్ వెల్లడించారు, కూతురు మృతికి భర్త, అత్తమామల వేదింపులే కారణమని మృతురాలి తల్లి మమ్మద్ బేబీ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

## టాస్క్ ఫోర్స్ పోలీసుల దాడులలో అక్రమంగా తరలిస్తున్న ఫైర్ ఉడ్ ట్రాక్టర్ పట్టివేత



**నారాయణపేట మేజర్ న్యూస్:** ధన్వాడ పోలీ స్ స్టేషన్ పరిధిలో మరికల్‌కు చెందిన తిరుపతయ్య అనే వ్యక్తి ట్రాక్టర్‌లో అక్రమం గా కలప తరలిస్తున్న సమయంలో ధన్వాడ మండలం రామ క్రిష్ట య్య పల్లి గ్రామ శివారులో టాస్కోర్స్ పోలీసులు పట్టుకొని ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ నవీన్‌అప్పగించడం జరిగిందని తెలిపారు. కలపబరువు ఆధారంగా జరిమానా విధించడం జరుగుతుంది అని ఫారెస్ట్ ఆఫీసర్ తెలిపారు.

# ప్రక్షాళన దిశగా పాల శీతలీకరణ కేంద్రం

### - రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం - పాలశీతలీకరణ కేంద్రంలో ఆకస్మిక తనిఖీ
### - డీసీసీ అధ్యక్షుడు అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ





**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** అచ్చంపేట పట్టణంలోని పాల శీతలీకరణ కేంద్రంలో ప్రజల దగ్గర పాలు కొనడం లేదన్న విషయం తెలుసుకొని పాల శీతలీకరణ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేసి అక్కడ ఉన్న సమస్యలపై మేనేజర్ తో ఫోన్ ద్వార మాట్లాడి వెంటనే సమస్యను పరిష్కరించి యధావిధిగా పాల సరఫరా కొనసాగించాలని ఆదేశించిన డీసీసీ అధ్యక్షుడు ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ పాల ఉత్పత్తి దారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని రైతుల సంక్షేమమే ధ్యేయంగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని అదే విధంగా పాల అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు కార్యక్రమంలో గోపాల్ రెడ్డి. రాజేందర్.మహబూబ్ అలీ. అజీమ్. షోయబ్. తదితరులు పాల్గొన్నారు

## మను ధర్మ శాస్త్రం ప్రతులు దహనం చేసిన నాయకులు




**కల్వకుర్తి, మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తాలో సోమవారం కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం ఆధ్వర్యంలో నాయకులు మను ధర్మ శాస్త్ర%శీ% ప్రతులు దహనం చేశారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పులిజాల పరశు రాములు మాట్లాడుతూ మెజార్టీ ప్రజల మానవ హక్కులు దూరం చేసిన గ్రంథము మనుధర్మ శాస్త్రమన్నారు. మానవ హక్కుల కోసం జీవితాంతం పోరాటం చేసిన బాబాసాహెబ్ అంబేద్కర్ ఉద్యమం తొలినాల్లోనే 1927 డిసెంబర్ 25న అనగా 96 సంవత్సరాల క్రితం మహాడ్ చెరువు పోరాటం సందర్భంగా మను ధర్మ శాస్త్రం ప్రతులను బహిరంగంగా దహనం చేసి మహాడ్ చెరువులో దళితులకు కూడా హక్కు ఉందని చాటి చెప్పిన గొప్ప దర్శనికుడు అంబేద్కర్ అని అన్నారు. భారత రాజ్యాంగాన్ని మార్చాలని చూస్తున్న పాలకుల విధానాన్ని ఎండగట్టలని, దాంతో పాటు రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన అవసరం అందరిపై ఉందని పరుష రాములు స్పష్టం చేశారు. దేశంలోని మెజార్టీ ప్రజలకు హక్కులు కల్పించిన రాజ్యాంగం స్ఫూర్తిని కొనసాగించాలన్నారు, ఈ కార్యక్రమంలో సిఐటియూ జిల్లా అధ్యక్షులు ఆంజనేయులు, కెవిపిఎస్ జిల్లా నాయకులు కురుమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు పులిజాల అశోక్, నాయకులు జగన్, యుటిఎఫ్ వంగూర్ మండల అధ్యక్షులు నరసింహ ,ప్రధాన కార్యదర్శి ఈదులపల్లి జంగయ్య, జెవివి జిల్లా నాయకులు నాయిని వెంకటయ్య, భవన నిర్మాణ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీనివాసులు ఉన్నారు.

## ఎంబి సీయోను చర్చిలో క్రిస్మస్ వేడుకలు : ప్రసంగికులు పాస్టర్ ఏపీ. అగస్టీన్





**చిన్నచింతకుంట మేజర్ న్యూస్:** క్రిస్మస్ పండుగను పురస్కరించుకొని సోమవారం మండలంలోని ఆయా గ్రామాల లో క్రైస్తవులు క్రిస్మస్ పండుగను ఘనంగా జరుపుకున్నారు ఈ సందర్భంగా చిన్నచింతకుంట మండల కేంద్రంలోని ఎంబి సీయోన్ చర్చిలో స్థానిక పాస్టర్ రెవ.ఎస్. గిద్దియోన్. అధ్యక్షతన క్రిస్మస్ పండుగ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులుగా పాస్టర్ ఏపీ ఆగస్టీన్ పాల్గొని మాట్లాడుతూ ప్రపంచము అంతా కలిసి జరుపుకునే పండుగ క్రిస్మస్ అని క్రిస్మస్ అంటే శాంతి. ప్రేమ. సంతోషం. అని తెలిపారు ఏసుప్రభు ఒక్కడే సమాజంలో పాపులను రక్షించే వారని ఆయన 33 న్నర సంవత్సరాల క్రితము ఈ లోకానికి వచ్చాడని ఆయన తెలిపారు ఏసుక్రీస్తు ఈ లోకానికి ఎందుకు వచ్చాడు అంటే యేసు తన ప్రేమను పంచడానికి చీకటిని వెలుగుగా మార్చేందుకే వచ్చాడని ఆయన తెలిపారు ప్రతి మనిషి ఆత్మీయంగా దేవునికి సమర్పించు కోవడము క్రిస్మస్ అన్నారు క్రీస్తు పుట్టుకతోనే మానవాళికి పాప విమోచన కలిగిందన్నారు దరిద్రులైన మనలను ధనవంతులను చేసేందుకు ఈ లోకానికి ఏసుక్రీస్తు రావడం జరిగిందని ఆయన తెలిపారు దేవునికి మన హృదయంలో చోటు ఇవ్వాలని ఏసుక్రీస్తు కేవలం క్రైస్తవుల కోసము ఈ లోకానికి రాలేదని అందరికోసం వచ్చాడని నేడు రక్షకుడు పుట్టియున్నాడు ఆయనే ప్రభువైన ఏసుక్రీస్తు అన్నాడు అనంతరము క్రిస్మస్ కేకును కట్ చేశారు ఎంబి.సీయోను.చర్చిలో రాత్రి సండే స్కూల్ విద్యార్థులతో యేసు క్రీస్తు పుట్టుక గురించి సాంస్కృతిక కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు చిన్నారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు చూపరులను ఎంతగానో ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో స్థానిక ఎంబి సీయోను చర్చ్ చైర్మన్ రెవ.జి.మోషే వైస్ చైర్మన్ సి.ప్రకాశం,సెక్రెటరీ జి. యోన, ట్రేజరర్ సి.సుదర్శన్, ఎస్.ఆనంద్ జి. పిలొగు,ఎస్.శేఖర్,సి. యాకోబు ,.జి.ప్రతాప్,ఎస్.మలగర్ , యల్ యం రాజు,విజయ్,చర్చ్ కౌన్సిల్ విశ్వాసులు పాల్గొన్నారు.

## ఘనంగా ఆంజనేయ స్వామి మాలధారణ, ఇరుముడి కార్యక్రమం



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** ఆంజనేయ స్వామి మాలధారణ దీక్షలో భాగంగా మద్దిమడుగులో జరుగుతున్న హనుమాన్ యజ్ఞ పూర్ణాహుతి రేపు జరుగనున్న సందర్భంగా నల్లమల ప్రాంతంలో ఆంజనేయ స్వామి మాలధారణ దశ దిశలో చాటిన నల్లపు శ్రీనివాసులు గురుస్వామి నేడు అచ్చంపేట పట్టణంలో శ్రీ భ్రమరాంబిక దేవాలయంలో ఇరుముడి కార్యక్రమంను నిర్వహించారు. అచ్చంపేట ప్రాంతంలో గత కొన్ని రోజులుగా వేలాదిమందికి ఇరుముడిని కట్టిన శ్రీనివాసులు గురుస్వామి నేడు వారి శిష్యులకు ఇరుముడిని కట్టారు. ఈ కార్యక్రమంలో వందలాదిమంది భక్తులు పాల్గొనడంతో దేవాలయ ప్రాంగణం ఆంజనేయ స్వామి శరణు ఘోషతో మారుమ్రోగింది. 32 సంవత్సరాలుగా మద్దిమడుగు ఆంజనేయ స్వామి సేవలో నిమగ్నమైన శ్రీనివాసులు గురుస్వామిని వారి శిష్యులు నిలువెత్తు మాలను మెడలో వేసి శాలువాతో సత్కరించారు. దేవాలయ అర్చకులు మూలమల్ల ఉదయ్ కుమార్ శబరిమల అయ్యప్ప సేవాసమితి జిల్లా కార్య నిర్వహణ కార్యదర్శి మండికారి బాలాజీ , గురు స్వాములు గుజ్జు శ్రీనివాసులు గురుస్వామి , భూపని మధు , మదనాగుల రమేష్ , జయపాల్ నాయక్ గురు స్వామి , శ్రీ భ్రమరాంబిక మహిళా సంఘం సభ్యులు నల్లపు శివపార్వతి , అంగిరేకుల లక్ష్మీ కళ, అక్కల అనురాధ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆంజనేయ స్వాములు ఇరుముడిని ఎత్తుకొని మద్దిమడుగు క్షేత్రానికి తరలి వెళ్లారు

## కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలి

### - మాజి ఎమ్మెల్యే గువ్వల బాలరాజు



**అచ్చంపేట అర్బన్ మేజర్ న్యూస్:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలు వెంటనే అమలు చేయాలని అచ్చంపేట మాజి శాసనసభ్యులు డాక్టర్ గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం పట్టణంలోని టీచర్స్ కాలనీలోనీ తన నివాసంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడారు కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తామని చెప్పిన ఆరు గ్యారంటీలు అమలు చేసి ప్రజలకు అందిస్తామన్న సంక్షేమ పాలన అందించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రస్తుతం అమలు చేస్తున్న మహిళలకు ఉచిత బస్సు పథకంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని, ప్రయాణికులకు ఎలాంటి అసౌకర్యం కల్గకుండా బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.అచ్చంపేట నియోజకవర్గం బీఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులకు తాను ఎప్పుడూ అండగా ఉంటానని, ఈ ప్రాంత ప్రజల కోసం నిరంతరం కృషి చేస్తానన్నారు కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహా గౌడ్, ఎంపీపీ శాంతాలోక్యానాయక్, మాజి మున్సిపల్ చైర్మన్ తులసీరాం నాయక్, పదర జెడ్పీటీసీ రాంబాబు నాయక్, కౌన్సిలర్లు మను పటేల్, అంతటి శివ, తగురం శ్రీను, సోమ్ల నాయక్, నాయకులు అమీనోద్దీన్, చెన్నకేశవులు, సింగిల్ విండో డైరెక్టర్ శంకర్.స్థానిక నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## గోశాలను ప్రారంభించిన ఎమ్మెల్యే మేఘా రెడ్డి



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్:** పెద్ద మందడి మండలం అల్వాల గ్రామంలో శ్రీ జగద్గురు వీరబ్రహ్మేంద్ర స్వామి గోశాలను సోమవారం ఎమ్మెల్యే మేఘారెడ్డి ప్రారంభించారు.ముందు గా గోశాల దగ్గర ప్రత్యేక పూజలు చేశారు. అల్వాల గ్రామానికి చెందిన గో సేవకులు రాములు తన సొంత స్థలంలో గోశాలను ఏర్పాటు పశుపోషణ కు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన గోశాలనుద్దేశించి మాట్లాడుతూ పశువులను పోషించడం ఒక పవిత్రమైన సేవ కార్యక్రమని ఆయన కొనియాడారు. గో మాత సేవా చేసిన వారికి అంత మంచి జరుగుతుందని ఆయన చెప్పారు. అల్వాల గ్రామానికి చెందిన రాములు ఓ పవిత్రమైన కార్యాన్ని చేయుటకు ముందుకు రావడం అభినందనీయం అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సువర్ణ జగన్మోహన్ రెడ్డి, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి, వెల్కమ్ సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డి, రామకృష్ణారెడ్డి, రాజమహేందర్ రెడ్డి, మణిగిల్ల గ్రామ సర్పంచ్ సరితా తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఆరు గ్యారంటీలను ప్రజలకు వివరించి చెప్పాలి

### - డీసీసీ అధికార ప్రతినిధి ధుశ్యంత్ రెడ్డి



**నవాబ్‌పేట మేజర్‌న్యూస్:** ఈనెల28 నుంచి రాష్ట్ర ప్రభుత్వం మేనిఫెస్టో లో ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేసేందుకు ప్రజాపాలన కార్యక్రమం నిర్వహించడం జరిగుతుందని అని ప్రతి కార్యకర్త ప్రజలకు వివరించి సంబంధించిన పూర్తి వివరాలను అర్హులైన వారికి అందేలా చూడాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఉచిత మెడికల్ క్యాంపును ప్రారంభించిన ఎమ్మెల్యే డా. కే.రాజేష్ రెడ్డి





**తెలకపల్లి మేజర్‌న్యూస:** మండల పరిధిలోని పెద్దపల్లి గ్రామంలో హైదరాబాద్ యశోద ఆసుపత్రి వారిచే ఏర్పాటుచేసిన ఉచిత మెడికల్ క్యాంపును సోమవారం నాగర్ కర్నూలు ఎమ్మెల్యే డాక్టర్ కూచుకుల్ల రాజేష్ రెడ్డి ప్రారంభించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని ప్రతి వ్యక్తి ఆరోగ్య నియమాలను పాటించాలని ఈ ఉచిత ఆరోగ్య క్యాంపును సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా ఉచిత మెడికల్ క్యాంప్ ఏర్పాటుచేసిన యశోద ఆసుపత్రి నిర్వాహకులకు ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యశోద ఆసుపత్రి వైద్య బృందం, గ్రామ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, అధికారులు, ప్రజలు పాల్గొన్నారు.

## రాజమూర్ అయ్యా గాలిగోపురని ప్రారంబించిన ఎమ్మెల్యే జిఎంఆర్ మధుసూదన్ రెడ్డి





**దేవరకద్ర మేజర్ న్యూస్ :** దేవరకద్ర మండల పరిధిలోని చిన్న రాజమూర్ గ్రామంలో వెలిసినటువంటి శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయ గాలి గోపుగోపురం ప్రారంభనికి సోమవారం నాడు ముఖ్యఅతిథిగా దేవరకద్ర నియోజకవర్గ ఎమ్మెల్యే జి. మధుసూధన్ రెడ్డి హాజరై రిబాన్న్ కటింగ్ చేసి గలిగోపురం ప్రారంభించారు అనంతరం శ్రీ. ఆంజనేయ స్వామి వారిని దర్శించుకుని, ఆలయంలోని ప్రత్యేక పూజలు నిర్వహించరు. అంతకుముందు ఆలయ అధికారులు పూర్ణకుంభంతో ఘన స్వాగతం పలికి తీర్థ ప్రసాదాలు అందజేశారు, తదనంతరం ఈవో గారు శాలువతో సన్మానించారు, అనంతరం ఈవోతో ఎమ్మెల్యే మాట్లాడుతూ జాతరకు వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని ఆదేశించరు,అదేవిధంగా కోనేరును పరిశీలించరు.ఈ కార్యక్రమంలో.టీపీసీసీ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అరవింద్ రెడ్డి.మాజీ జడ్పిటిసి లక్ష్మీకాంత్ రెడ్డి. గ్రామ సర్పంచ్ జయమ్మ. ఉప సర్పంచ్ మైబు ఎంపీటీసీ వార్డు మెంబర్లు మండల అధ్యక్షులు అంజల్ రెడ్డి. రాఘవేందర్ రెడ్డి. అంజన్ కుమార్ రెడ్డి. కిషన్ రావు. మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రైస్తవ సోదరులకు శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి



**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** త్యాగం,ప్రేమ,కరుణ, అహింసలకు ప్రతిరూపం యేసుప్రభు అని మాజీ మంత్రి సింగిరేడ్డి నిరంజన్ రెడ్డి అన్నారు. సోమవారం సాయంత్రం వనపర్తి జిల్లా కేంద్రం లోని బీఆర్ ఎస్ పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి క్రిస్మస్ కేక్ కట్ చేసి క్రిస్టియన్ సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇతర మతాలను గౌరవించడం మానవ సంప్రదాయమన్నారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో హింస, దోపిడీ, నియంతృత్వం పెరిగిపోయి ప్రజలు నాన ఇబ్బందులు పడుతున్న వేళ రోమన్ సామ్రాజ్యంలో బెత్లెహాం గ్రామంలో యేసు జన్మించి నియంతృత్వన్నికి చరమగీతం పలికర న్నారు. ప్రజల కష్టాలు తొలగించడానికి స్వయంగా తాను ముళ్లకిరిటాలు,కొరడా దెబ్బలు తిని శిలువ మోసి వ్యక్తిగత హింస అనుభవించి ప్రజలను కష్టాల నుండి కాపాడన్నారు. నియంతృత్వం నశించి ప్రజా పాలన తెచ్చిన యేసు జన్మదినాన్ని ప్రపంచంఅంతా క్రిస్మస్ పండుగను జరుపుకుంటున్నారని అన్నారు. ప్రజలందరికీ క్రిస్మస్ శుభాకాంక్షలు ఆయన తెలిపారు. అంతకు ముందు పాస్టర్ స్టీవెన్ ప్రకాష్, పరంజ్యోతిలు ప్రార్థనలు చేశారు. ఈ కార్యక్రమంలో లోక్ నాథ్ రెడ్డి,బి.లక్ష్మయ్య, ఎంపీపీ కృష్ణ నాయక్, రఘుపతిరెడ్డి, జి.రాములు యాదవ్, పి.రమేష్ గౌడ్,మీడియా కన్వీనర్ నందిమల్ల.అశోక్,పురుషోత్తం రెడ్డి, కురుమూర్తి యాదవ్,కోళ్ల.వెంకటేష్, చెన్నరాములు, తిరుమల మహేష్, జోగు.శాంతాన్న, ఆవుల రమేష్, బండారు కృష్ణ, ప్రేమ్ నాథ్ రెడ్డి, గోనునురు యాదగిరి, మార్కు ఫెడ్ డైరెక్టర్ విజయ్,సర్పంచ్ వెంకట రమణ తిరుమల్, రహీమ్, నాగమ్మ, జేమీళ్, గంధం విజయ్, గులాం ఖాదర్ ఖాన్, చిట్యాల.రాము, డ్యా నియల్, జోహెబు, రాజోలి నిరంజన్, కడెం శేకర్, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.

## సౌత్ జోన్ పోటీలకు బయలుదేరిన పియు ఖో ఖో చెస్ క్రీడాకారులు



**మహబూబ్ నగర్ పి యు మేజర్ న్యూస్ :** సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ ఆల్ ఇండియా పోటీలకు పాలమూరు విశ్వవిద్యాలయ స్త్రీ, పురుషుల ఖో ఖో జట్టు మరియు స్త్రీల చెస్ జట్లు సౌత్ జోన్ ఇంటర్ యూనివర్సిటీ టోర్నమెంట్ లో పాల్గొనడానికి సోమవారం బయలుదేరారు. పోటీలు ఈనెల 26 నుండి 30వ తారీకు వరకు యూనివర్సిటీ ఆఫ్ కాలికట్ కేరళ, సెంట్రల్ యూనివర్సిటీ ఆఫ్ తమిళనాడు ,ద అంబేద్కర్ లా యూనివర్సిటీ తమిళనాడులో నిర్వహించే పోటీలలో పాల్గొంటారని పి యు పిడి డాక్టర్ వై శ్రీనివాస్ పత్రికా ప్రకటనలో తెలిపారు. పోటీలలో పాల్గొనే క్రీడాకారులకు వైస్ ప్రిన్సిపల్ కృష్ణయ్య ట్రాక్ సూట్ మరియు టీం యూనిఫామ్ అందజేసి క్రీడాకారులకు పలు సూచనలు చేశారు. విజయంతో తిరిగి రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కోచ్లు ఎస్ తిరుమలేష్ ,బి రూప, ఎం శరణ్య, బసంత్ రెడ్డి పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి మహాపడి పూజకు హాజరైన ఎమ్మెల్యే



**గద్వాల మేజర్ న్యూస్:** గద్వాల మండలం పరిధిలోని కురువ పల్లి గ్రామంలో, గద్వాల జిల్లా కేంద్రంలోని పలు నూతన గృహప్రవేశాలకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి హాజరయ్యారు. అదేవిధంగా గద్వాల పట్టణంలోని తెలుగు పేట శివాలయం నందు 18వ పడి సందర్భం చందు స్వామి ఆధ్వర్యంలో నిర్వహించిన పడి పూజలో ఎమ్మెల్యే హాజరైన అయ్యప్ప స్వామికి విగ్రహానికి ప్రత్యేక పూజలు నిర్వహించి, స్వామివారి ఆశీస్సులను పొందారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ రామన్ గౌడు, ఎంపీపీ విజయ్, జిల్లా బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నేత గడ్డం కృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ రామకృష్ణ నాయుడు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.